# ఆకాశవాణి విజయవాడ కేంద్రం

## ప్రాంతీయ వార్తా విభాగం

## **ప్రాంతీయ వార్తలు**

**తేది : 13-09-2025** **సమయం : 1.20 గంటలు**

# ముఖ్యాంశాలు

1. **మొదటి త్రైమాసికం 2025-26లో భారత ఆర్థిక వ్యవస్థ 7.8 శాతం వృద్ధిని సాధించిందని ప్రధానమంత్రి నరేంద్రమోదీ పేర్కొన్నారు.**
2. **రేపు జరిగే వేరువేరు కార్యక్రమాల్లో పాల్గొనేందుకు లోక్ సభ స్పీకర్ ఓం బిర్లా, కేంద్రమంత్రి జేపీ నడ్డా ఈరోజు సాయంత్రం రాష్ట్రానికి చేరుకుంటారు.**
3. **డయేరియా వల్ల ఎలాంటి మరణాలు సంభవించలేదని, ప్రజలెవరూ అసత్య ప్రచారాలను నమ్మొద్దని పురపాలక శాఖ మంత్రి పి. నారాయణ స్పష్టం చేశారు.**
4. **రాష్ట్రంలో రొయ్యల సాగు చేసే రైతులు మారుతున్న కాలానికి అనుగుణంగా సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకోవాలని కేంద్రమంత్రి భూపతి రాజు శ్రీనివాస వర్మ సూచించారు.**
5. **రాష్ట్రవ్యాప్తంగా ఈ ఏడాది ఖరీఫ్ సీజన్‌లో 50లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేస్తామని పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు.**

========================

మొదటి త్రైమాసికం 2025-26లో భారత ఆర్థిక వ్యవస్థ 7.8 శాతం వృద్ధిని సాధించిందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పేర్కొన్నారు. మిజోరాంలో ఆయన పలు అభివృద్ధి కార్యక్రమాలకు ఈరోజు శంకుస్థాపన చేశారు. అనంతరం ప్రధాన మంత్రి మాట్లాడుతూ.. ప్రస్తుతం భారత్ అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రధాన ఆర్థిక వ్యవస్థగా ప్రపంచం దృష్టిని ఆకర్షిస్తోందని వివరించారు. మేక్ ఇన్ ఇండియా ద్వారా దేశం చేసే ఎగుమతుల్లో వృద్ధిని సాధించగలిగామని ప్రధానమంత్రి పేర్కొంటూ....

వాయిస్ ..25 సెకన్లు

---------------------------

లోక్ సభ స్పీకర్ ఓం బిర్లా ఈరోజు సాయంత్రం తిరుపతికి చేరుకుంటారు. రేపు తిరుపతిలో జరిగే చట్టసభల మహిళా సాధికార కమిటీల జాతీయ సదస్సులో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుతో కలిసి ఆయన పాల్గొంటారు. రెండు రోజుల పాటు జరిగే జాతీయ సదస్సు ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ డాక్టర్.ఎస్.వెంకటేశ్వర్, ఎస్పీ హర్షవర్ధన్ రాజులతో కలిసి ఈరోజు పరిశీలించారు. లోక్ సభ స్పీకర్ సహా పార్లమెంటులోని మహిళ సాధికార కమిటీతో పాటు దేశంలోని అన్ని రాష్ట్రాల అసెంబ్లీల్లోని మహిళా శిశు సంక్షేమ కమిటీల చైర్మన్లు, సభ్యులు హాజరవుతారని కలెక్టర్ తెలిపారు.

--------------------------

రాష్ట్రంలో రొయ్యల సాగు చేసే రైతులు మారుతున్న కాలానికి అనుగుణంగా సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకోవాలని కేంద్ర ఉక్కు భారీ పరిశ్రమల శాఖ సహాయ మంత్రి భూపతి రాజు శ్రీనివాస వర్మ అన్నారు. పశ్చిమగోదావరి జిల్లా భీమవరంలో జరిగిన ఆక్వా ఎక్స్ పో 2025ను కేంద్రమంత్రి నిన్న పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. దేశంలోని 20 రాష్ట్రాల నుంచి 45 స్టాల్స్‌ను ఏర్పాటు చేసినట్లు కేంద్ర మంత్రి తెలుపుతూ..

వాయిస్..30 సెకన్లు

---------------------------

విజయవాడలోని న్యూ రాజరాజేశ్వరి పేటలో పురపాలక శాఖ మంత్రి పి. నారాయణ ఈరోజు పర్యటించారు. డయేరియా మెడికల్ క్యాంప్‌లో ఉన్న బాధితులను ఆయన పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. డయేరియాకు మూలం ఎక్కడ అనే దానిపై దృష్టి పెట్టామని, ఇప్పటి వరకు 150 మంది చికిత్స తీసుకుని ఆసుపత్రి నుంచి వెళ్లినట్లు వెల్లడించారు. డయేరియా వల్ల ఎలాంటి మరణాలు సంభవించలేదని, ప్రజలెవరూ అసత్య ప్రచారాలను నమ్మొద్దని మంత్రి స్పష్టం చేశారు.

---------------------------

రాష్ట్రవ్యాప్తంగా ఈ ఏడాది ఖరీఫ్ సీజన్ లో 50లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేస్తామని పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. కాకినాడ కలెక్టరేట్‌లో ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాల జాయింట్ కలెక్టర్లు, అధికారులతో ధాన్యం కొనుగోలుపై మంత్రి నిన్న సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన పాత్రికేయులతో మాట్లాడుతూ.. రాష్ట్రంలో 41 వేల పాఠశాలలు, 4 వేల వసతి గృహాలకు సన్న బియ్యం అందిస్తున్నట్లు మంత్రి పేర్కొంటూ...

..వాయిస్... 33 సెకన్లు

---------------------------

కేంద్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖల మంత్రి జేపీ నడ్డా ఈరోజు విశాఖపట్నంలో పర్యటిస్తారు. రేపు రైల్వే మైదానంలో జరిగే పార్టీ కార్యక్రమంలో, ప్రైవేటు హోటల్లో జరిగే భారతీయ జనతా పార్టీ కార్యవర్గ సమావేశంతో పాటు పలు పరిశ్రమల ప్రతినిధులతో సమావేశం అవుతారని పార్టీ వర్గాలు తెలిపాయి.

---------------------------

ప్రధాన మంత్రి సూర్య ఘర్ యోజన పథకాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అనకాపల్లి పార్లమెంట్ సభ్యులు సిఎం రమేష్ సూచించారు. జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ ఆధ్వర్యంలో జరిగిన జిల్లా విద్యుత్ కమిటీ సమావేశంలో ఆయన నిన్న పాల్గొన్నారు. ఈ సందర్భంగా పార్లమెంట్ సభ్యులు సీఎం రమేష్ మాట్లాడుతూ.. ప్రధాన మంత్రి సూర్య ఘర్ యోజన పథకం కింద రాయితీ పై సోలార్ విద్యుత్ కనెక్షన్లు అందిస్తున్నట్లు తెలిపారు. సోలార్ రూఫ్ టాప్ నిర్మించుకోవడం ద్వారా విద్యుత్ బిల్లులను తగ్గించుకోవచ్చని వివరించారు. ఒకసారి ఇంటి పైన సోలార్ రూఫ్ టాప్ ను ఏర్పాటు చేసుకోవడం ద్వారా సంవత్సరాల తరబడి దాని నుంచి లబ్ది పొందవచ్చని పేర్కొన్నారు.

---------------------------

కేంద్ర ప్రభుత్వం వస్తు సేవల పన్ను జీఎస్టీలో మార్పులు చేసి తగ్గించడం పట్ల శ్రీ సత్యసాయి జిల్లా

ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. పేద, మధ్య తరగతి ప్రజల కొనుగోలు చేసే వస్తు సామగ్రిపై జీఎస్టీని తగ్గించడం ద్వారా ఎక్కువ మంది ప్రజలకు వస్తు సామగ్రి అందుబాటులోకి వస్తుందని శ్రీ సత్యసాయి జిల్లాకు చెందిన స్థానికుడు చాణక్య పేర్కొంటూ..

వాయిస్.. 32 సెకన్లు

---------------------------

విజయవాడ ఇంద్రకీలాద్రిపై జరగనున్న దసరా మహోత్సవాలకు సంబంధించిన ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్ జి. లక్ష్మీశ, ఆలయ కార్యనిర్వాహణాధికారి శీనా నాయక్ ఇతర అధికారులతో కలిసి ఈరోజు సమీక్షించారు. అనంతరం వారు సిబ్బందికి పలు సూచనలు చేశారు. క్యూ లైన్ల వద్ద మంచినీటి సౌకర్యం, చంటి పిల్లలకు పాలు, బిస్కెట్లు అందించాలని అధికారులను ఆదేశించారు. వాతావరణాన్ని అంచనా వేసి ఏర్పాట్లు చేయాలని సూచించారు.

---------------------------

గుంటూరు జిల్లా తురకపాలెంలో మరణాలకు దారితీసిన కారణాలపై సమగ్ర నివేదికను వారంలోగా అందజేయాలని ఉన్నతాధికారులను వైద్యారోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ ఆదేశించారు. అమరావతిలోని రాష్ట్ర సచివాలయంలో తురకపాలెంలో మరణాలకు దారితీసిన కారణాలు పై అధికారులతో నిన్న సమీక్ష నిర్వహించారు. ఎ.ఎన్.ఎం.లు క్షేత్రస్థాయిలో ఇంటింటికీ వెళ్లే సమయంలో జ్వర పీడితులు ఎక్కువగా ఉంటే ఆ సమాచారం జిల్లా అధికారుల ద్వారా రాష్ట్ర అధికారులకు వెంటనే అందే వ్యవస్థను పటిష్టం చేయాలని సూచించారు.

---------------------------

ఉత్తరాంధ్రప్రదేశ్, దక్షిణ ఒడిషా తీరం వెంబడి పశ్చిమ మధ్య, వాయవ్య బంగాళాఖాతంలో ఉపరితల ఆవర్తనం కొనసాగుతోందని అమరావతిలోని వాతావరణ కేంద్రం తెలిపింది. దీని ప్రభావంతో రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో ఈరోజు మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారి బి.శేఖర్ తెలియజేస్తూ...

వాయిస్..21 సెకన్లు

=====================